దాస్ అండ్ కంపెనీ బొంబాయి.

భారత్ టుబాకో కంపెనీ, అంధేరి బొంబాయి

పైనీర్ ఇండస్ట్రియల్ టుబాకో వర్క్స్, ఇమాంవాడారోడ్, బొంబాయి.

టుబాకో మాన్యుఫాక్చరర్స్ (ఇండియా) లిమిటెడ్, ఎండీసర్ బిల్డింగ్, సుపారీబాగ్‌రోడ్, పరేల్ బొంబాయి.

జెనిత్ టుబాకో కంపెనీ లిమిటెడ్ 59, అపోలో స్ట్రీట్, ఫోర్టు బొంబాయి

ప్రభాత్ బీడీ అండ్ సిగరెట్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ, ఉమేటా (వయా) వానద్, పోస్టు అంక్లూ (కైరా) అమెరికన్ టుబాకో కంపెనీ, బొంబాయి

అమెరికన్ టుబాకో కార్పొరేషన్, బొంబాయి

కెడివిలియర్ టుబాకో, బోరివిల్లి, బొంబాయి

పి. వెల్లాకివిన్, కాంట్రాక్ట్, బొంబాయి

హనుమాన్ టుబాకోకంపెనీ కాంట్రాక్ట్ బొంబాయి.

హింద్ టుబాకో కంపెనీ, హైద్రాబాదు.

పైబూమ్ టుబాకో, కాంట్రాక్ట్, బొంబాయి.

స్టార్ టుబాకో కంపెనీ, బొంబాయి.

భారత్ టుబాకో కంపెనీ బరోడా.

యస్. మార్స్ & కంపెనీ కాంట్రాక్ట్, బొంబాయి.

యూనియన్ టుబాకోకంపెనీ, లాహోర్.

ప్రభాత్ టుబాకో కంపెనీ గ్వాలియర్.

విదేశీగుత్త కంపెనీలు కొనుగోలు చేసిన విలీనం చేసుకొన్న కలుపుకొన్న సిగరెట్ ఫ్యాక్టరీలు.

వజీర్ సుల్తాన్ టుబాకో కంపెనీ. హైద్రాబాదు

ఎ. కె. గ్రీన్ టుబాకో మాన్యుఫాక్చరర్స్ (ఇండియా) లిమిటెడ్— బొంబాయి, కలకత్తా.

హింద్ టుబాకో కంపెనీ లిమిటెడ్— బెంగుళూరు హైద్రాబాద్

పెనిన్సులార్ టుబాకో కంపెనీ లిమిటెడ్— బొంబాయి, కలకత్తా.

అనుబంధం-4

1970 ఆగస్టు 11 వ తేదీన లోకసభలో 2301 నెంబరు ప్రశ్నకు 'ఎ' నుంచి 'డి' భాగాల వరకు యిచ్చిన సమాధాన ప్రకటన

ఏడాది	భారతదేశంలోని సిగరెట్ కంపెనీల పేర్లు	మొత్తం ఉత్పత్తి (లక్షల పాకెట్లు)	విదేశీ యాజమాన్యం లోని, విదేశీ అధిపత్యంలోని సిగరెట్ కంపెనీల పేర్లు	విదేశీయాజమాన్యం లోని విదేశీ అధిపత్యంలో సిగరెట్ కంపెనీల ఉత్పత్తి (లక్షల పాకెట్లు మరియు శాతం).
1960 (1)	మెన్సర్స్ ఇంపీరియల్ టుబాకోకంపెనీ. కలకత్తా.			
(2)	వజీర్ సుల్తాన్ టుబాకో మాన్యుఫాక్చరింగ్ కంపెనీ, హైద్రాబాద్.			
(3)	గాడ్ ఫ్రేపిలిప్స్ బొంబాయి.			
(4)	గోల్డెన్ టుబాకో కంపెనీ, బొంబాయి			
(5)	నేషనల్ టుబాకో కంపెనీ, కలకత్తా.			
(6)	ది మ్యాకోపోలో, బొంబాయి.			
(7)	మాస్టర్ టుబాకో కంపెనీ, బొంబాయి.		(1) ఇంపీరియల్ టుబాకోకంపెనీ హైద్రాబాదు	
(8)	క్రౌన్ టుబాకోకంపెనీ బొంబాయి		(2) వజీర్ సుల్తాన్ టుబాకో కంపెనీ హైద్రాబాద్.	
(9)	హైద్రాబాద్ దక్కన్ సిగరెట్ ఫ్యాక్టరీ. హైద్రాబాదు.	3.49,710	(3) గాడ్ ఫ్రేపిలిప్స్, బొంబాయి	28,1500 70%
(10)	హింద్ టుబాకో కంపెనీ, హైద్రాబాద్			
(11)	యూనియన్ టుబాకో కంపెనీ, కలకత్తా			
1965	పైన చెప్పబడిన కంపెనీలలో 1 నుంచి 9 వ నెంబరు వరకు.	54,1330	,,	37,4670 68%
1969	1969 ఏడాదిలో చెప్పబడిన కంపెనీలలో 1 వ నెంబరు నుంచి 9 వ నెంబరువరకు మరియూ ఇంటర్నేషనల్ టుబాకోకంపెనీ విజయవాడ	597140	,,	46,1310 80%

అనుబంధం-5

విదేశీగుత్తాధిపత్యం క్లుప్తంగా దాని పోకడ

ఐ. టి. సి. మొత్తం అమ్మడా తీ క్రింది విధంగా పెరిగాయి.

(రూపాయిలు లక్షలలో)

1965	1969	1965	1970
2264	2486	2663	4463

విస్తరణకు గాను ఐ. టి. సి పారిశ్రామిక లైసెన్సును పొందడంగాని లేదా దరఖాస్తు చేయడం గాని జరగకపోయినప్పటికి దాని మొత్తం అమ్మడా క్రమంగా పెరగడంగమనార్హం. అవసరమైన అనుమతులు లేకుండానే ఐ. టి. సి. ఉత్పత్తి పెరిగినట్లు స్పష్టమైంది. ఇలా చేయడం ఇండస్ట్రీస్ (డెవలప్‌మెంటు అండ్ రెగ్యులేషన్) చట్టాన్ని ఉల్లంఘించడమే.

ఐ.టి.సి. నమోదు చేసుకొన్న ఉత్పాదక శక్తి యేడాదికి 183600 లక్షల సిగరెట్లు అయితే అమ్ముడవుతున్నవి వాస్తవంగా 30,0000 లక్షలసిగరెట్లను ఉత్పత్తి చేస్తున్నారు. నమోదు అయిన ఉత్పత్తి శక్తి కన్నా అది చాల ఎక్కువ. ఈ విషయంపై దర్యాప్తు చేయాలి. రైతెన్సు పొందిన 183000 లక్షల సిగరెట్ల ఉత్పత్తి కన్న చేస్తున్న అదనపు ఉత్పత్తి ఎగుమతులను తేటాయించేందుకుగా గుత్త కంపెనీపై ప్రభుత్వం వత్తిడి తేయాలి

ఐ.టి.సి. గుత్తాధిపత్యాన్ని తగ్గించడానికి ఐ. డి. ఆర్. చట్టాన్ని ఎందుకు అమలు జరపడం లేదో నేను అర్థం చేసుకోలేకుండా ఉన్నాను. ఇటీవల మాత్రమే అమలులోకి వచ్చిన గుత్త పెట్టుబడుల నిరోధకచట్టం రాక మునుపే ఇతర రంగాలలో అదే విధంగా ఉన్న గుత్తకంపెనీలను విజయవంతంగా అడుపులోకి తీసుకురావడం జరిగింది. మెసర్ దాస్, హిందూస్తాన్ లివర్, వెస్టర్న్ ఇండియా మాచ్ కంపెనీ, అసోసియేటెడ్ సిమెంటు కంపెనీలు ఇందుకు ఉదాహరణ. ఒకప్పుడు గుత్తాధిపత్యంగా నున్న వీటిని 90/ 100% నుంచి 20/ 50% కు తీసుకు రావడం జరిగింది

ఈ వాస్తవాలను మీ యిందరి దృష్టికి తెస్తున్నాను.

తూకట్టే కాపిటల్	రూపాయల కోట్లలో	శాతం	వాటాదార్ల సంఖ్య
విదేశీ వాటాదార్లు	14.16	74.7	3
భారతీయ వాటాదార్లు	4.79	25.3	21430

రు. 14.16 కోట్ల విదేశీ వాటాలలో ఒక్క విదేశీ వాటాదారుడే రు. 10.32 కోట్ల విలువ గలిగిన వాటాలను అంటే 70 శాతం వాటాలను కలిగి ఉన్నాడు.

ఒక్కొక్క వాటా దారుని సగటు వాటా ధనం తీ క్రింది విధంగా ఉంటుంది.

విదేశీ వాటాదారుడు	రు 14,16,00,000	÷3 = రు. 4,72,00,000.
భారతీయవాటాదారుడు	రు 4 79,00,000	÷21430 = రు. 2,235.

ఇండియన్ టుబాకో కంపెనీలో తూకట్టి పెట్టుబడుల పద్ధతి ఉంది. దీనిని ఆ కంపెనీ "విస్తృత ప్రజా భాగస్వామ్యంగా వర్ణిస్తుంది. దీనిని ఆ కంపెనీ ఊరాట పరిచారనే కొంటున్నది.

1969 మే 13 వ తేదీన లోక్ సభలో పారిశ్రామికాభివృద్ధి, దేశీయ వ్యాపారం, కంపెనీల వ్యవహారాల మంత్రి బ్రిటిషువారి ఆధిపత్యంలో నున్న వాటాను గురించి తీ క్రింది విధంగా తెలిపారు.

టుబాకోమాన్యు ఫాక్చరర్స్ (ఇండియా) లిమిటెడ్, ఇంగ్లండు. రు. 10,32 10,000

టుబాకో ఇన్వెస్ట్‌మెంట్స్ లిమిటెడ్, ఇంగ్లండు రు. 3,30,11,000

క్రౌన్ లిమిటెడ్, ఇంగ్లండు రు. 58,70,000

21,430 మంది భారతీయ వాటాదార్లకు లోట్లలో ప్రాతినిధ్యం లేదు. లోట్లు అంటా గ్రూపు 8 బ్రిటిషు, వాటాదార్ల సమస్యలోనే కలిపివేయబడింది.

ప్రత్యామ్నాయ ఈ వాస్తవాలను తీసుకరావడం గోల్డన్ టుబాకో కంపెనీకి తప్పని సరయింది. గోల్డెన్ టుబాకో కంపెనీ 14 మంది వాటాదార్లతో మాత్రమే ఉన్న ఒక ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ అని ఇటీవల ఇండియన్ టుబాకో కంపెనీ అవహేళన చేసింది. అయితే ఈ ప్రచార క్రమంలో కొన్ని అతి ముఖ్యమైన వాస్తవాలను మరుగు పరిచింది.

లోకోవర్ ప్రాతిపదికపై చూస్తే ఇండియన్ టుబాకో కంపెనీ చెల్లిస్తున్న పన్నుల కన్నా గోల్డెన్ టుబాకో కంపెనీ చెల్లిస్తున్న పన్నులు 80% శాతం ఎక్కువ. ఇచ్చిరంగా చెప్పాలంటే ఇండియన్ టుబాకో కంపెనీ 8.5 శాతం పన్నులు చెల్లిస్తుండగా గోల్డెన్ టుబాకో కంపెనీ 6. 3 శాతం చెల్లిస్తున్నది. గోల్డెన్ టుబాకో కంపెనీ 17 శాతం వాటాలు కంపెనీ వంశానుగత పేరుతో వాటాదార్లు ఏర్పాటు చేసిన ట్రస్టు పరిపాలనలో ఉన్నాయి.

(7వ కాలం తరువాయి)

జి. టి. సి రు 83 లక్షలు వేతనాలకింద చెల్లించింది. అంటే యేడాదికి తలకు 18,500 లు చెల్లించింది. 12,000 మంది కార్మికులకు రు. 762 లక్షలను ఐ. టి. సి చెల్లించింది. అంటే ఏడాదికి తలకు రు. 6350 లు చెల్లించినట్లు. రెండు కంపెనీల కార్యకలాపాలను పోల్చిచూసినప్పుడు గుత్త కంపెనీ కన్నా జి. టి. సి హామీలు చెల్లిస్తున్నది.

వజీర్ సుల్తాన్ టుబాకో కంపెనీ

అందులో ఐ. ఎ. టి. సి. యస్. టి సి కొనుగోలు చేసినప్పుడు రు. 7 లక్షల కన్నా తక్కువ పెట్టుబడి పెట్టింది లాభాలను పెట్టుబడి క్రింద మార్చడం ద్వారా దాని తూకట్టి పెట్టుబడి నేడు రు 2 కోట్లు అయింది. కిమ్యులోనూ, మిగులులోనూ దాదాపుగా అంత మొత్తాలున్నాయి. ఈ రోజున సి.యస్.టి లో విదేశీ వాటా రహస్య 67 శాతం. దాని అన్నదేవిలువ రు. 6 కోట్లు.

గత 10 యేండ్లలోనూ పన్ను పోను దాని లాభాలు రు. 529 లక్షలకు చేరుకున్నాయి.

ఏడాదికి సి. యస్. టి. యొక్క నమోదైన ఉత్పత్తి శక్తి 88,000 లక్షల సిగరెట్లు. అయితే ఐ. డి. ఆర్. చట్టాన్ని ఉల్లంఘించి అధనంగా ఉత్పత్తి చేస్తున్నారు. వారికి ఇప్పుడు 250 శాతం విస్తరణ కావాలట!

ఉత్పత్తి మరియు లాభాలు

సంవత్సరం	మొత్తం భారత్ దేశంలో ఉత్పత్తి (లక్షల పాకెట్లు)	విదేశీ రంగం ఉత్పత్తి	విదేశీ రంగం శాతం	ఐటిసి లాభం (రూపాయలు లక్షలలో)
ఎ. 1959	321660	244500	76%	287
1964	461960	327900	70%	289
1969	597100	461810	80%	707

ఇండియా టుబాకో కంపెనీ

	ఉత్పత్తి (లక్షల పాకెట్లు)	లాభాలు (రూపాయలు లక్షలలో)
బి. 1964	236100	287
1969	299030	707

ఉత్పత్తి 28 శాతం పెరగగా లాభాలు 148 శాతం పెరిగాయి

సి. 1968	303840	598
1969	299030	707

ఉత్పత్తి తగ్గిపోయింది అయితే లాభాలు రు. 114 లక్షలు పెరిగాయి.

యేడాది	(ఉత్పత్తి లక్షలపాకెట్లు)	(లాభాలు రూపాయిలు లక్షలలో)
డి 1967	281060	400
1969	299030	707

ఉత్పత్తిలో పెరుగుదల 7 శాతం కాగా లాభాలు 73 శాతం పెరిగాయి

(ఇ)	1969	299030	707
	1970	321840	783

ఉత్పత్తి పెరుగుదల నామమాత్రం కాగా లాభాలు అదనంగా 76 లక్షలు పెరిగాయి.

గమనిక

1959 నుంచి 1964 సంవత్సరాల కాలంలో మార్కెట్టులో విదేశీ రంగం వాటా తగ్గిపోయినప్పుడు గుత్తకంపెనీలాభాలు పెరగడంగాని లేదా తమనుపుణంగా తగ్గలేదు. అయితే 1964 నుంచి 1969 సంవత్సరాల కాలంలో మార్కెట్టులో విదేశీరంగం వాటా పెరిగినప్పుడు లాభాలు 144 శాతం పెరగగా ఉత్పత్తి 28 శాతం మాత్రమే పెరిగిన విషయం పైన తెలిపిన పట్టికను బట్టి విదితమౌతున్నది. 1967 నుంచి 1969, 1969 నుంచి 1970 సంవత్సరాలలో కూడ ఉత్పత్తి దాదాపు ఒకే ఎత్తుగా ఉన్నప్పటికీ, దరలలో సవరణలు లేకపోయినప్పటికీ లాభాలు పెరిగాయి. విదేశీ గుత్తకంపెనీలను అదుపులో ఉంచడం వలన కలిగే ప్రయోజనమేమంటే మార్కెట్టులో వారి వాటాను తగ్గించడం ద్వారా విదేశీ మారక ద్రవ్యం తరలింపు తగ్గిపోతుంది

3. 1960-1969 ల మధ్య రెండుకంపెనీల వ్యాపారవ్యవహారాలు.

	జి టి సి (రూపాయలు లక్షలలో)	- ఐ.టి.సి) (రూపాయలు లక్షలలో)
అమ్మకాలు	17079	63333
ఎక్సైజు డ్యూటీ	9156	3 950
నికర అమ్మకాలు	8423	34433
ముడిసరుకులకిచ్చు	5357	20736
వేతనాలు	362	5127
పన్ను చెల్లింపుకు ముందులాభం	1653	4343
ఆదాయం పన్ను	1103	2383
పన్ను చెల్లింపు తరువాతి లాభం	550	1954
డివిడెండు	109	1415
డివిడెండ్లకు చెల్లించిన విదేశీ మారక ద్రవ్యం	0	1330 (94 శాతం విదేశీ వాటా ధనం)

గమనిక:

1. సిగరెట్ల నికర అమ్మకం విలువకు ముడిసరుకుల ఎమువగాలం — జి టి.సి. 64 శాతం, ఐ టి. సి. 60 శాతం. జి టి. సి. బ్రాండ్‌లను వినియోగించేవ్యక్తి డబ్బుకు 5 శాతం అదనపు విలువను పొందుతున్నట్లు యిది తెలుపుతున్నది.

2. అమ్మకాల మొత్తానికి లాభం శాతం. జి. టి. సి 9 5 శాతం ఐ టి సి. 6.4 శాతం. ఈ పెద్ద గుత్తకంపెనీ తక్కువ లాభాలను ఎందుకు చూపించింది. చిన్న కంపెనీ అయిన జి టి. సి. గుత్త కంపెనీనుంచి గొంతుపిలిమివేసే నంతటి పోటీని ఎదుర్కొంటున్నప్పటికీ లాభాలు 50 శాతానికిపైగా ఎలా పొందుతున్నదీ అన్వేషించడం ఆసక్తికరంగా ఉంటుంది.

3. మొత్తం అమ్మకాలపైన చెల్లించిన ఆదాయం పన్ను శాతం జి. టి. సి. 6.3 శాతం ఐ టి సి 3.5 శాతం. ఐ. టి. సి. గమనక చూటికి మూడవాళ్ళు భారతీయ యాజమాన్యంలోని కంపెనీ అయి ఉన్నట్లయితే, జి. టి. సి. అంత సమర్థవంతంగా పని చేసి ఉండేది. గత 10 యేండ్లలోనే ఐ. టి. సి టర్నోవర్‌పై ఆదాయం పన్ను ద్వారా ప్రభుత్వానికి అదనంగా రు. 1887 లక్షల ఆదాయం వచ్చి ఉండేది మరొక వైపున, ఒక వేళ గుత్తాధిపత్యం పోటీకి లొంగకోవడం జి. టి. సి. మార్కెట్టులో మనగలిగి ఉండక పోయి నట్టయితే జి. టి. సి టర్నోవర్ కూడ ఐ టి సికి వెళ్ళి ఉండేది. అప్పుడు గత 10 యేండ్లలో జి. టి. సి నుంచి ముట్టిన ఆదాయం పన్ను మొత్తంకన్నా రు. 491 లక్షల మేరకు తక్కువగా ప్రభుత్వానికి ఆదాయం పన్ను ముట్టి ఉండేది.

దేశ ఆర్థిక వ్యవస్థకు విదేశీ గుత్తాధిపత్యం ఎంతకి హానికరమో నమర్థించడానికి పైన చెప్పిన విషయాలు చాలు.

4. పన్ను పోను మిగిలిన లాభాలకు ప్రకటించిన డివిడెండ్ల శాతం - జి టి సి. 30 శాతం, ఐ టి సి. 72 శాతం. ఐ. టి. సి మామిడిగా వాటాదార్లకు చెల్లించడానికి జి టి.సి. తన వనరులన్నింటిని చురుకుగా ఉపయోగించలేదు. అయితే జి. టి. సి తన అర్జనలో పెద్ద భాగాన్ని వ్యాపారాభివృద్ధికి, మార్కెట్టులో తన వాటాను పెంచుకోవడానికి వినియోగించింది. లేనిపక్షంలో మార్కెట్టు అంతా విదేశీ రంగంలో ఉండి ఉండేది.

5. ఐ. టి సి మొత్తాల నుంచి విదేశీ వాటాదార్లకు చెల్లించిన డివిడెండ్ మొత్తం రు 1330 లక్షలు కాగా జి టి సి ఎక్కువలో విదేశీ వాటాదార్లకు డివిడెండ్ల చెల్లింపు యేమీలేదు ఐ. టి సి నూటికి నూరు వాతం భారతీయ యాజమాన్యంలోని కంపెనీ అయి నట్లయితే విదేశీమారక ద్రవ్యంతరలింపు రక్షిం బడి ఉండేది రెండవ వైపున జి టి సి. లేక పోయినట్లయితే వ్యాపారంలో ఆ వాటాను కూడ ఐ టి సి ఆ భరించుచూ ఈ 10 యేండ్ల అనంగా రు 15 కోట్ల విదేశీ మారక ద్రవ్యాన్ని తరలించి ఉండేది.

6 1970 లో 1150 మంది కార్మికులకు

(మిగతా 7 వ కాలంలో)

రేడియో

మంగళవారం అక్టోబరు 13

శక 1892 ఆశ్వయుజ . 21

విజయవాడ

357.1 మీ (840 కిలోసై.)

ఉదయం: 6.00 వందేమాతరం, భక్తి సమయం, ప్రసారవిశేషాలు; 6.10 భక్తిరంజని- కృష్ణకర్ణామృతం, కనకదాస కృతులు; 1.40 అం. వా: 6.45 సూక్తి ముక్తావళి, 6.50 పొలంపనులు, 7.00 తె. వా. 7.15 అమరవాణి: సంస్కృత కార్యక్రమము; 7.30 వాద్యబృందం; 7.45 సంగీత శిక్షణ (బాలిబాలురకు); 8.00 హిం. వా: 8.15 అం. వా: 8.30 తమిళ శంకరశాస్త్రి వీణ: 9.00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 11.45 ఉన్నత పాఠశాలలు; 12 05 చిత్రతరంగిణి; 12.30 కార్మికుల కార్యక్రమం; 1.00 వనితావాణి స్త్రీల కార్యక్రమము; 1.30 అం. వా: 1.40 పనిదినంలు, 1.50 తె. వా: 2.00 వాతావరణ సూచన; 2.01 విరామ సంగీతం. 2.10 ఉన్నత పాఠశాలలకు; 2.30 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.30 తమిళ శంకరశాస్త్రి: వీణ; 5.55 స్థానిక ప్రకటనలు; 6.00 అం వా: 6.05 ప్రాం. వా: 6.15 పురాణ కాలక్షేపం (భారతం నుంచి); 6.25 వ్యవసాయదారులకు వార్తాప్రసారం; 6.30 కల్పలత; 7.00 తె. వా: 7.15 వంటసేవలు; 7.45 యువవాణి, 8.45 హిం. వా: 9.00 అం. వా: 9.15 దాసరి భారతి హైం. రికార్డు: 9.30 శ్రీకృష్ణ రాయబారం: హరికథ; 10.30 అం. వా: 10.35 జన గణ మన - ప్రసార సమాప్తి.

హైద్రాబాద్ (ఎ)

405.4 మీ. (740 కిలోసై.)

ఉదయం 6.25 వందేమాతరం, మంగళధ్వని; 6.30 భక్తిరంజని; 7.00 తె. వా. 7.15 అమరవాణి; 7.30 పి రికార్డు; 7.45 సంకీర్తనం; 8.00 హిం. వా: 8.15 అం. వా: 8.30 పి. రికార్డు: 9.00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.55 ప్రసార విశేషాలు; 6.00 అం. వా: 6.05 ప్రాంతీయ వార్తలు. 6.15 ఉ. వా (హైదరాబాద్, కడపలు మాత్రమే): 6.25 వ్యవసాయదారులకు వార్తాప్రసారం: 6.30 గ్రామస్థుల రేడియో గోష్ఠి: 7.00 తె. వా: 7.15 వెదురువేణువు; 7.30 టి. టి సీతః 8.00 పిల్లలు ఎత్తం; 8.15 రేడియోమ్యూజిక్; 8.30 మరు కోరిన పాటలు: 8.45 హిం. వా (కడప - విశాఖపట్టణాలు మాత్రమే); 9.00 అం. వా: 9.15 కాశ్మీర దేశము మెల్ వెల్ డీమెల్లో కిరాస్తంతో కూర్చిన దూరకము, 9.30 హరికథ, 10.30 అం. వా: 11.05 వాతావరణ సూచన, జన గణ మన, ప్రసార సమాప్తి.

ఫిజీ దీవులకు స్వాతంత్ర్యం

న్యూఢిల్లీ, అక్టోబరు 9

90 సంవత్సరాలకు పైగా బ్రిటిష్ పాలన అనంతరం ఫిజీ దీవులకు నేటి రాత్రి స్వాతంత్ర్యం లభించింది.

దీని రాజధాని సువాలో జరిగిన స్వాతంత్ర్య ఉత్సవాలకు బ్రిటిష్‌వారి తరపున ప్రిన్స్ ఛార్లెస్ హాజరైనారు.

బ్రిటన్ ఫిజియన్ల సత్సంబంధాలు పుంత గలవని ఫిజి ప్రధాని రాబుకిని కామినిస్ తన ఆశాభావాన్ని వ్యక్తపరచారు.

82 సంవత్సరాల కితం అక్టోబరు 10 న ఈ దీవులను దానిరాజు, 12 మంది ప్రముఖులు విక్టోరియా రాణికి దత్తంచేశారు.

ఈ దీవులలో మెజారిటీ జనాభా భారతీయులది. చెరకుతోటలలో పనిచేసేందుకు చాలా కాలంక్రితం భారతీయులు ఈ దీవులకు వలసవచ్చారు.

ఈ దీవుల మొత్తం జనాభా 512,000 లో 256,000 పైగా భారతీయులు వున్నారు.

ఫిజీ సంతతివారు, భారతీయ సంతతి వారి మధ్య సత్సంబంధాలు లున్నప్పటికీ రాజకీయంగా సమిష్టితనం కాలేదు. ఫిజీ సంతతి వారు మైనారిటీగా వున్నందువల్ల ఉమ్మడి ఓటర్ల జాబితా వున్న ఎడంలో భారతీయ సంతతివారి లాంటి నిర్వహించారికారం కలిగి వుంటారని ఫిజీ సంతతివారి అనుమానం, ఈ అనుమానం తొలగించేందుకు స్వాతంత్ర్యం త్వరగా లభించేందుకు గత ఏప్రిల్, మే నెలలలో ఒక ఒప్పందం కుదిరింది.

ఈ ఒప్పందం ప్రకారం ఫిజీదీవుల ప్రతినిధుల సభలో భారతీయ సంతతి ప్రజా ప్రతినిధులు ఫిజీ ప్రతినిధుల సరిసమానంగా వుంటారు. దీనికి 1971 సంవత్సరం లోగా ఎన్నికలు జరుగుతాయి. అంతవరకు నామినేట్ చేయబడిన నలుగురు సభ్యులతో గల ప్రస్తుత కౌన్సిల్ దేశాన్ని పాలిస్తుంది.

ప్రతినిధుల సభలో 22 మంది భారతీయ సంతతివారు, 22 మంది ఫిజి సంతతివారు, 8 మంది యితర జాతుల వారు వుంటారు.

ఫిజీ దీవుల సంఖ్య మొత్తం 844, కాని ఇందులో 100 మాత్రమే నివాసయోగ్యమైనవి. వీని వైశాల్యం 7056 చదరపు మైళ్లు.

మతాల వారీగా ఈ దీవులలో 51 శాతం క్రైస్తవులు. 40 శాతం హిందువులు, 7 శాతం ముస్లింలు వున్నారు. ఈ దీవులలో ఫిజీ, హిందీ, ఇంగ్లీషు భాషలు మాట్లాడుతారు.

ఈ దీవులలో ఒకే ఒక దిన పత్రిక "ఫిజిటైమ్స్" ఈ దీవులలో రెండు రేడియో కేంద్రాలు, 42 వేల రేడియో పెట్టెలు వున్నాయి.

పాక్ ఎన్నికల్లో 5.65 కోట్ల ఓటర్లు

న్యూఢిల్లీ, అక్టోబరు 9

పాకిస్తాన్‌లో డిసెంబరులో జరిగే ప్రథమ సార్వత్రిక ఎన్నికల్లో 5 కోట్ల 65 లక్షల మంది ఓటర్లు పాల్గొంటారు.

అక్టోబరు 15 వ తేదీ చరకు జాతీయ నామినేషన్ పత్రాలను స్వీకరించడం జరుగుతుందని పాక్ రేడియో ప్రకటించింది.

సోవియట్ రచయితల యూనియన్ ఖండన
నోబెల్ బహుమతి తేటాయింపుపై

మాస్కో, అక్టోబరు 9

సోవియట్ రచయిత అలెగ్జాండర్ సోల్జెనిట్సిన్‌కు లభించిన నోబెల్ బహుమతి ఉద్దేశ్యమైన సోవియట్ రచయితల యూనియన్ నేడు ఖండించింది.

సాహిత్య విలువలను పరిగణించక కేవలం రాజకీయ దురుద్దేశం కారణంగా ఆ రచయితకు నోబెల్ బహుమతి ప్రదానం చేయడం జరిగిందని సోవియట్ రచయితల యూనియన్ నేడో ప్రకటనలో తెలిపింది.

ఇజ్వెస్తియా ఖండన

సోవియట్ రచయిత అలెగ్జాండర్‌కు నోబెల్ బహుమతి నివ్వడంలో నోబెల్ బహుమతి కమిటి అసంబద్ధంగా వ్రవర్తించిందని ఇజ్వెస్తియా పత్రిక ప్రకటించింది.

కాస్మాస్ 370 ప్రయోగం

మాస్కో, అక్టోబరు 9

సోవియట్ యూనియన్ రెండురోజుల్లో మూడు కృత్రిమ ఉపగ్రహాలను ప్రయోగించింది.

ఇవి కాస్మాస్ 368, 369, 370.

జంతువులపై పరీక్షలు జరిపే నిమిత్తం కాస్మాస్-368ని ప్రయోగించడం జరిగింది.

వాతావరణంలో పరిశోధనలు జరిపే నిమిత్తం 370 లో లోత్తు పరికరాలు అమర్చి నందువల్ల దాన్ని కాస్మాస్ 370 అని పిలుస్తారు.

ఈ ఉపగ్రహం మొదటి దశలో భూమి చుట్టు ఒకసారి తిరగడానికి 89.5 నిమిషాలు పడుతుంది. భూమి నుండి 307 నుండి 408 కిలోమీటర్ల దూరంలో పరిభ్రమిస్తుంది.

దీనిలో పరికరాలన్నీ సక్రమంగా పని చేస్తున్నాయని టాస్ ప్రకటించింది.

రాష్ట్రపతి పర్యటనపై ప్రావ్దా ప్రశంస

న్యూఢిల్లీ, అక్టోబరు 9

భారతరాష్ట్రపతి సోవియట్ యూనియన్‌లో చేసిన పర్యటనను ఆ ఉభయ దేశాలమధ్య మైత్రి, సహకార భావాలను చిహ్నమని ప్రావ్దా అభివర్ణించింది.

ప్రావ్దా అధ్యక్షుడు పాంపిలో సోవియట్ యూనియన్‌లో వ్యక్తిత్వం, విభిన్న సామాజిక విధానాలగల దేశాలలో సోవియట్ యూనియన్ శాంతియుత సహజీవన సూత్రాన్ని అవలంబించడం దనేందుకు చిహ్నంగా వున్నదనికూడా ప్రావ్దా పేర్కొన్నది.

శాంతియుత సహజీవన సూత్రాలను అనుసరించడమంటే, ఇతరదేశాల అంతర్గత విషయాలతో జోక్యం చేసుకోకపోవడం, విప్లవ ప్రతిఘాత శక్తులకు ప్రోద్బలమివ్వడం సామ్రాజ్యవాదులను అంతంచడమేనని పత్రిక వివరించింది.

ఎ. ఐ. సి. సి. సమావేశాలకు రు. 3 లక్షల బడ్జెట్

న్యూఢిల్లీ, అక్టోబరు 9

అక్టోబరు 18 తేదీ నుండి పాట్నాలో జరగబోయే ఎ. ఐ. సి. సి. సమావేశాలకు గాను ఎ. ఐ. సి. సి. ఆహ్వాన సంఘం రు. 3 లక్షల రూపాయల బడ్జెట్‌ను తయారు చేసింది.

ఈ సమావేశాలకయ్యే మొత్తం ఖర్చును ఆహ్వాన సంఘమే భరిస్తుందని ఆహ్వాన సంఘం అధ్యక్షులు శ్రీ ఎ. సి. శర్మ నేడు విలేకరులతో అన్నారు.

న్యూఢిల్లీ, అక్టోబరు

వాల్మీకి మహర్షి గౌరవ స్మృతి చిహ్నంగా పోస్టల్ అధికారులు ఎర్రకోట వద్ద ఒక పోస్టర్ విడుదల చేయనున్నారు.

ఈ పోస్టర్ ఆదివారం 20 పైసల రేటుతో విక్రయం విడుదల చేయనున్నారు.

యు.పి.లో కాంగ్రెస్ ప్రభుత్వం సాధ్యం
శ్రీ బహుగుణ పత్రికాగోష్ఠి

లక్నో, అక్టోబరు 9

ఎస్. వి. డి. ఏకగ్రీవంగా నాయకున్ని ఎన్నుకున్నప్పటికీ తమపార్టీ ఉత్తరప్రదేశ్‌లో ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయగలదని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ హెచ్. ఎన్. బహుగుణ నేడు యిక్కడ పత్రికలవారితో అన్నారు.

ఇందుకు కొద్ది సమయం పడుతుందని ఆయన అన్నారు.

ఎస్. వి. డి. నాయకత్వంపై వ్యాఖ్యానించవలసిందిగా కోరగా శ్రీ సింగ్‌పై తాను వ్యాఖ్యానించేది ఏమీ లేదని ఏది ఏమైనప్పటికీ ఎస్. వి. డి. సంప్రదాయకషాయం లాంటిదని దాని వాగ్దానాలలోగల మోసం తగిన సమయంలో బయట పెట్టగలమని ఆయన అన్నారు.

ఎస్. వి. డి. మొదటి అడ్డంకిని మాత్రమే అధిగమించింది. అది త్వరలోనే అది జారిపోతుంది. ప్రజలకు ఇవ్వగల సక్రమమైన కార్యక్రమం ఎస్. వి. డి. వద్దలేదు అని ఆయన అన్నారు.

ఎస్. వి. డి. నాయకుల మోసపు ఎత్తుగడలు చేస్తున్నారని ఆయన హెచ్చరించారు.

ఎస్. వి. డి. చెప్పుకుంటున్న సంఖ్యా బలంపై మీకు నమ్మకం వుందా అని ప్రశ్నించగా లేదు అని ఆయన సమాధానమిచ్చారు.

మీ పార్టీ ఎప్పుడు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ప్రశ్నించగా వేచి చూడండి అని ఆయన అన్నారు.

శంకర్ దయాళ్ శర్మ వ్యాఖ్య

న్యూఢిల్లీ, అక్టోబరు 9

ఉత్తరప్రదేశ్ శాసనసభలో యస్.వి.డి. నాయకుడుగా శ్రీ టి. యన్. సింగ్ ఎన్నిక కావడంవల్ల, ఆ రాష్ట్రంలో గవర్నర్, రాష్ట్రపతి తీసుకున్న చర్యలు సక్రమమైనవే నని ఋజువయ్యాయని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ శంకర్‌దయాళ్ శర్మ నేడిచ్చిన వ్యాఖ్యానించారు.

ఎస్. వి. డి. నాయకుడుగా శ్రీ సింగ్ ఎన్నికైనందువల్ల, శ్రీ వరదరాజ్‌సింగ్ యు. పి. శాసన సభ్యుల విశ్వాసాన్ని పొందగలేక పోయారని స్పష్టంగా తెలుస్తున్నదనికూడా ఆయన అన్నారు.

ఎస్. వి. డి. లో అందరు శాసనసభ్యులు సంయుక్త సమావేశం జరిపి, మెజారిటీ శాసన సభ్యులు శ్రీ సింగ్ నాయకత్వాన్ని బలపరుస్తున్నారని రాష్ట్ర గవర్నర్ అభిప్రాయపడిందాకా సింగ్ ఎన్నికకు రాజ్యాంగ బద్ధమైన విలువేమీ వుండదని శ్రీ శర్మ పేర్కొనారు.

హెడ్ కానిస్టేబుల్ సృష్టించిన వినాయకుడు

మద్రాసు, అక్టోబరు 9

మద్రాసులోని దూంబళం ప్రాంతంలో అకస్మాత్తుగా దర్శనమిచ్చిన వినాయకుని విగ్రహం విషయమై నేడిక్కడ రహస్యం వెల్లడైంది.

దూంబళం పోలీసుస్టేషనుకు చెందిన ఒక హెడ్‌కానిస్టేబుల్ ఆ వినాయకుని విగ్రహాన్ని స్థాపించి వ్రతాలను మొదలెట్టాడని పోలీసు కమిషనర్ శ్రీ తన్నుస్వామి నేడు తెలియచేశారు.

నిటి పోలీసు క్వార్టర్లలోని అధికారులు ఆదేశించిన దర్యాప్తు పరిణామంగా, కానిస్టేబుల్ చేసిన గూడుపుఠాణి వెల్లడైందని, తాను ఆ విధంగా విగ్రహాన్ని స్థాపించి వ్రతాలను మొదలు చేశానని ఆ కానిస్టేబుల్ అంగీకరిస్తూ స్టేట్‌మెంట్ దాసిచ్చాడని పోలీసు కమిషనర్ చెప్పారు.

మరుసటి రోజు ఉదయం దర్యాప్తు పరిధిలోని ప్రాంతంలో 10 రోజులపాటు 41 సెక్షన్ విధించబడింది.

ఇప్పుడీ స్థలంలో మసీదు కట్టించేందుకు అనుమతిస్తారా అని ప్రశ్నించగా ఏ మతాలకు చెందిన ప్రజలయినా సొప్పందకుండా ఆ విషయమై తామే నిర్ణయం తీసుకుంటామని ముఖ్యమంత్రి ప్రకటించారని పోలీసు కమిషనర్ సమాధానమిచ్చారు.

ఇప్పుడు వినాయకుని విగ్రహం బయల్బడిందని చెప్పబడుతున్న స్థలాన్ని మసీదు నిర్మాణానికి మంజూరు చేశారు అక్కడ మసీదు నిర్మించడం ఇష్టంలేని ఆ హిందూకానిస్టేబుల్, తన సొంత డబ్బుతో వినాయకుని విగ్రహాన్ని కొని, అక్కడి స్థాపించాడు. సెప్టెంబరు 9 న అంగ ఆ విగ్రహాన్ని అక్కడి స్థాపించినప్పటినుంచి, అక్కడికి జనం తండోప తండాలుగా వస్తున్నారు. ఎచ్చిన భక్తజనులంతా తందాలుగా ఇచ్చిన మొత్తం అప్పుడే రు. 30 వేలకు మించింది. ప్రస్తుతం ఆ డబ్బు హిందూదేవాదాయశాఖ ఆధ్వర్యంలోవుంది.

కొట్టాయం జిల్లాలో ఘర్షణ

కొట్టాయం, అక్టోబరు 12

వ్యవసాయ కార్మికులు, పోలీసుల మధ్య కుమ్మక్కు వద్ద జరిగిన ఘర్షణలో 25 మంది వ్యవసాయ కార్మికులు, 12 మంది పోలీసులు గాయపడ్డారు.

పోలీసులు లాఠీఛార్జి చేశారు. వ్యవసాయ కార్మికులు రాళ్ళు విసిరారు.

తమ దిన వేతనాలను పెంచాలని వ్యవసాయ కార్మికులు ఆందోళన చేస్తున్నారు. 12 వ తేదీ నుండి సమ్మెను ప్రారంభించాలని యోచిస్తున్నారు.

కాని వ్యవసాయదారులు నేడు కొంత మంది కూలీలతో పొలంపని చేయించుకొనుచుండగా యీ సంఘటన జరిగింది.

కాంగ్రెసు నాయకునికి కత్తిపోట్లు

మల్లాపురం, అక్టోబరు 10

మల్లాపురంజిల్లా కాంగ్రెసు కోశాధికారి శ్రీ కె. సి. నారాయణ నాయర్‌పై కొత్తక్కల్ సమీపంలో గుర్తుతెలియని కొందరు వ్యక్తులు కత్తితో పొడిచారు.

శ్రీ నాయర్‌ను కొట్టాయం లోని మెడికల్ కాలేజి హాస్పిటల్‌లో చేర్చారు.

కేరళ కాంగ్రెసులో తొలగింపులు

కొట్టాయం, అక్టోబరు 9

పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించినందుకు ముగ్గురు సభ్యులను తొలగించాలని కేరళ కాంగ్రెసు కార్యవర్గం నేడు నిర్ణయించింది.

వీరు శ్రీయుతులు కోవేన్ చాకోకడ్ (మాజీ శాసనసభ్యులు) గణేశన్, అన్నిరన (పరంకా కార్యవర్గ సభ్యులే).

మరో నలుగురిని పార్టీనుండి సస్పెండు చేయాలని కూడా నిర్ణయించారు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ బాలకృష్ణపిళ్ళై వ్యక్తిగత వారికి చెప్పారు.

విద్యాసంస్థల్లో ఆర్.యస్.యస్. ప్రదర్శనలపై నిషేధం

చండీఘడ్, అక్టోబరు 10

విద్యా సంస్థల్లో ప్రదర్శనలు జరపటానికి ఆర్. ఎస్. ఎస్ కు అనుమతి ఇవ్వవద్దని హర్యానా ప్రభుత్వం అన్ని విద్యా సంస్థలకు ఉత్తర్వులను జారీ చేసింది.

విద్యా సంస్థలను మత మౌఢ్యం నుంచి దూరంగా వుంచేందుకు నిర్ణయమే ఈ కార్యక్రమాన్ని అమలు పరచవలసిందిగా విద్యా శాఖ, విద్యా సంస్థలకు ఆదేశాలిచ్చింది.

ఉత్పత్తులకు భారత గ్రహణం రాజేసు

న్యూఢిల్లీ, అక్టోబరు 9

నేడు లాంఫెల్ జరిగిన కాంబోడియా 'రిపబ్లిక్' ఉత్సవాలకు భారత్ హాజరు కాలేదు.

అంతర్జాతీయ కంట్రోల్ కమిషన్ ఛైర్మన్‌గా తన పాత్రను అతి జాగ్రత్తగా నిర్వహించాలని భారత్ భావించినప్పుడు, ఆ ఉత్సవాలకు భారత్ హాజరుకాలేదని అధికార్లద్వారా తెలియ వచ్చింది.

అయితే కాంబోడియా "రిపబ్లిక్ ఉత్సవాలను భారత్ బహిష్కరించి నట్లేమీకాదు అధికార్లు తెలియజేశారు.

కేరళ కాంగ్రెసులో తొలగింపులు

కొట్టాయం, అక్టోబరు 9

పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించినందుకు ముగ్గురు సభ్యులను తొలగించాలని కేరళ కాంగ్రెసు కార్యవర్గం నేడు నిర్ణయించింది.

వీరు శ్రీయుతులు కోవేన్ చాకోకడ్ (మాజీ శాసనసభ్యులు) గణేశన్, అన్నిరన (పరంకా కార్యవర్గ సభ్యులే).

మరో నలుగురిని పార్టీనుండి సస్పెండు చేయాలని కూడా నిర్ణయించారు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ బాలకృష్ణపిళ్ళై వ్యక్తిగత వారికి చెప్పారు.

కేరళ నక్సలైట్ నాయకుని అరెస్టు

త్రిచూర్, అక్టోబరు 10

కేరళ నక్సలైట్ నాయకుడు శ్రీ అందిడి శంకరన్ కుట్టి మీనన్‌ను పోలీసులు నేడు అరెస్టు చేశారు.

పెక్కు నక్సలైట్ కార్యకలాపాలతో ఆయనకు సంబంధం వున్నదని చెప్పబడుతున్నది.

విమానాల మళ్ళింపుపైఅంక్షలు
అంతర్జాతీయ పార్లమెంటరీయన్ల సమావేశం విజ్ఞప్తి

దిహేగ్, అక్టోబరు 10

విమానాలను బలవంతంగా మళ్ళించడం పైన, హైజాక్ బందీలుగా నిర్బంధించడం పైన తీవ్రమైన ఆంక్షలను విధించే సమస్యను పరిశీలించవలసిందిగా అన్ని దేశాల ప్రభుత్వాలను విజ్ఞప్తిచేస్తూ అంతర్జాతీయ పార్లమెంటేరియన్ల 58 వ సమావేశం తన్ను తీర్మానాన్ని ఆమోదించింది.

ఈ సమావేశంలో 60 దేశాలకు చెందిన 5,000 మంది పార్లమెంటేరియన్లు పాల్గొంటున్నారు.

అయితే ట్యునీషియాకు చెందిన ప్రతినిధి తీర్మానం ఆమోదం సందర్భంగా గైర్ హాజరయ్యారు.

విమానాలను బలవంతంగా మళ్ళించే పెద్ద రికార్డును తాను వ్యతిరేకిస్తానని, అయితే ఆంక్షలు విధించే తీర్మానాన్ని వ్యతిరేకిస్తానని ట్యునీషియా ప్రతినిధి అన్నారు.

యూరప్ భద్రతను పటిష్టపరుచు చేసే సమస్యపై సమావేశం ఏర్పాటు పట్ల మద్దతును యివ్వవలసిందిగా యూరప్ దేశాలకు విజ్ఞప్తిచేస్తూ మరొక తీర్మానం చేశారు.

బల్గేరియా సమితి శాంతిమార్గ సూత్రాలు జారింగ్ తన శాంతి ప్రయత్నాలు కొనసాగింపును వీలుగా కాల్పుల విరమణ ఒప్పందాలను చిత్త శుద్ధితో అమలు పరచవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ మరొక తీర్మానాన్ని ఆమోదించారు.

మత్స్య పరిశ్రమలో భారతకు 7 వ స్థానం

కలకత్తా, అక్టోబరు 9

మత్స్య పరిశ్రమలో భారతదేశం ప్రపంచంలో 7 వ స్థానాన్ని పొందింది.

ప్రస్తుతం భారతదేశం సంవత్సరానికి 10 లక్షల టన్నులకుపైగా చేపలను ఎగుమతి చేస్తున్నది.

భారత దేశం 37 దేశాలకు చేపలతో తదితరవస్తువులను ఎగుమతి చేస్తున్నది.

కాంబోడియా రాజధాని పునరావాసం కొరకు 1.40 కోట్ల పథకం

మద్రాసు, అక్టోబరు 11

కేంద్ర ఆరోగ్యశాఖలోని కాంబోడియా సహకార అభివృద్ధి బ్యాంకు, ఐర్మా సిటీ నుండి వచ్చే కాంబోడియా పునరావాసం కొరకు 1.40 కోట్లు ఖర్చు పెట్టాలని పథకం తయారు చేసింది ఈ మొత్తాన్ని 1970-71 సంవత్సరంలో ఖర్చుపెట్టడం జరుగుతుంది.

చేపలపరిశ్రమ, పశు పరిశ్రమ ఇంకా ఇతర పరిశ్రమలద్వారా కాంబోడియాకు ఉపాధి కల్పించడానికి ఈ మొత్తం ఖర్చు పెడతారు.

ఈ పథకంవల్ల 2,500 కుటుంబాలకు సహాయం లభిస్తుందని బ్యాంకు మానేజింగ్ డైరెక్టరు కె. ఆర్. గుప్త వెల్లడించారు.

బ్యాంకు 5 కోట్ల పెట్టుబడితో గత సంవత్సరంలో స్థాపించబడింది. అది ఇంత వరకు కాంబోడియాలో 3 లక్షల రూపాయల మేరకు మంజూరు చేసింది. జాతీయం చేయబడ్డ బ్యాంకుల ద్వారా మరో 12 లక్షల రూపాయల రుణాలు లభించేటట్లు ఏర్పాట్లు చేసింది.

ఇంతవరకు 1,13,174 మంది కాంబోడియులు ఐర్మా నుండి స్వదేశానికి చేరుకున్నారు. ఈ సంవత్సరాంతానికి మరో 8,500 మంది వస్తారని భావించబడుతోంది.

ఐర్మానుండి వచ్చిన ఈ కాంబోడియులలో 77,360 మందికి దేశంలో ఏ ఆధారం లేదు. వీరిలో 31,925 మందికి 3.48 కోట్ల రూపాయలు రుణాలు ఇవ్వబడ్డాయి.

నిర్వాసనుండి ఇంతవరకు 22,000 మంది కాంబోడియులు వచ్చారు. వీరిలో 769 కుటుంబాలకు 6.33 లక్షల రూపాయల రుణాలు ఇవ్వబడ్డాయి, 57 కుటుంబాలకు వ్యవసాయ రంగంలో ఉపాధి కల్పించడం జరిగింది

రుణాలు ఉపాధి కల్పనకు మాత్రమే ఇవ్వబడతాయని గుప్తా చెప్పారు. వ్యాపారం చేసుకునేందుకు ఒక కాంబోడియునికి 5,000 రూపాయల వ్యయం జరిగిందని చెప్పారు. చిన్న చిన్న ఫ్యాక్టరీలు: ఫిటింగు పెట్టులు పెట్టి మరికొంతమందికి ఉపాధి కల్పించబడుతుంది. చేపలపరిశ్రమ, పశు పరిశ్రమ ఇంకా ఇతర పరిశ్రమలద్వారా కాంబోడియులకు ఉపాధి కల్పించడానికి ఈ మొత్తం ఖర్చు పెడతారు.

బ్రిటన్‌లో సోవియట్ విదేశాంగమంత్రి గ్రోమికో పర్యటన

లండన్, అక్టోబరు 10

సోవియట్ విదేశాంగ మంత్రి ఆండ్రి గ్రోమికో అక్టోబరు 26 నుండి 29 వరకు లండన్‌లో అధికార హోదాలో పర్యటిస్తారని విదేశీ వ్యవహార విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రకటించింది.

ప్రధానంగా ఇండో-చైనా సమస్యపై విక్సన్ చేసిన శాంతి ప్రతిపాదనలు, వియత్నామీయ పరిస్థితిపై బ్రిటన్ విదేశాంగ మంత్రి డగ్లస్‌హోమ్‌తో గ్రోమికో తర్కించవచ్చునని దౌత్యవర్గాలు తెలియజేశాయి.

ఐక్యరాజ్య సమితి 25వ వార్షిక సమావేశంలో ప్రధాన మంత్రి ఎడ్వర్డ్‌హీత్ డగ్లస్‌హోమ్‌లు పాల్గొని వచ్చిన వెంటనే గ్రోమికో పర్యటన ప్రారంభ మవుతుంది.

తూర్పుకృష్ణాజిల్లా ఎన్. జి. ఓ. సంఘ నూతన కార్యవర్గం

బందరు, అక్టోబరు 9

తూర్పుకృష్ణాజిల్లా ఎన్. జి. ఓ. సంఘ నూతన కార్యవర్గాన్ని ఈనెల 4 వతేదీన ఎన్నుకొన్నారు.

అధ్యక్షులుగా శ్రీ వి. వి. ఎస్. సోమయాజులు, ఉపాధ్యక్షులుగా శ్రీ ఎస్. దేవయ్యా, శ్రీ కె. లక్ష్మణరావు, కార్యదర్శిగా శ్రీ జి. వి. జి. వి. కృష్ణంరాజు సహాయ కార్యదర్శులుగా శ్రీ పేర్ల వెంకట్రత్నం, శ్రీ వై. వి. రుక్మాంగదరావు, కోశాధికారిగా శ్రీ డి. ఎ. ప్రేమయ్య ఎన్నికయ్యారు.

కేరళ పారిశ్రామికీకరణకై ముమ్మర కార్యక్రమం
రాష్ట్ర ప్రభుత్వం చేపట్టగలదని కమ్యూనిస్టు మంత్రి శ్రీ బలరామ్ వెల్లడి

తిరువనంతపురం, అక్టోబరు 11

కేరళ పారిశ్రామికీకరణకు రాష్ట్ర ప్రభుత్వం ఒక ముమ్మర కార్యక్రమాన్ని చేపట్టగలదని రాష్ట్ర పరిశ్రమల మంత్రి శ్రీ యన్. ఇ. బలరామ్ మొన్న అన్నారు.

రాష్ట్రంలోని నిరుద్యోగ సమస్యను పరిష్కరించటకు పారిశ్రామికీకరణ ఒక్కటే మార్గమని ఆయన అన్నారు.

నేడు మంగళూరులో సమీక్షాసమావేశ కార్యక్రమానికి ఆయన నేడు ప్రారంభోత్సవం జరిపారు.

కేరళలో చిన్న తరహా, మధ్య తరహా పరిశ్రమలను ప్రారంభించటకు కేంద్రం రాష్ట్రానికి ఎత్తున రుణాలను యివ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

100 లేక 200 మందికి ఉపాధికల్పించే లఘుపరిశ్రమలు నిరుద్యోగ నిర్మూలనకు దోహదం చేయగలవని ఆయన అన్నారు.

చిన్నతరహా పరిశ్రమలను ప్రోత్సహిస్తున్నారంటూ రాష్ట్ర ప్రభుత్వంపై తగినవిధంగా లేకపోయినప్పటికీ కేంద్రం ముందుకువచ్చి సహాయం చేయాలన్నారు.

800 మందితో ప్రజా ప్రదర్శన
తునిలో

తుని, అక్టోబరు 9

తూర్పు గోదావరిజిల్లా, తుని వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యాన గతనెల 25 వ తేదీన 800 మందితో ప్రజాప్రదర్శన జరిగింది. 10, 11 మైళ్ళ నుండి వ్యవసాయ కార్మికులు కాలినడకన వచ్చి అత్యంత ఉత్సాహంతో ప్రదర్శనలో పాల్గొన్నారు. ప్రదర్శనానంతరం తహశీల్దారును కలుసుకొని మెమొరాండం యిచ్చారు.

ప్రదేశ్ వ్యవసాయ కార్మికసంఘ కార్యదర్శి శ్రీ భూపతి వెంకటనర్సయ్య, శ్రీ త్రిలి సూర్యారావు, శ్రీ ఆగారావు, శ్రీ కె వరహాలు ప్రదర్శనకు నాయకత్వం వహించారు.

చెరువు గర్భాలను పూడు కిచ్చారని, జి. ఓ.ను వెంటనే వసూలు, బకాయిలు వంటి పట్టాలు నిచ్చారని, వ్యవసాయ సంస్కరణలు చేయాలని వినాదాలిచ్చారు.

తునిలో యింత పెద్ద ప్రదర్శన ఇటీవలి కాలంలో జరుగలేదు.

తహశీల్దారు తాను చేయగల్గిన సహాయం చేస్తానని చెప్పారు.

జాన్సన్ తిరిగి రాజకీయాల్లో ప్రవేశం

వాషింగ్టన్, అక్టోబరు 9

అమెరికా మాజీ అధ్యక్షులు లిండన్ జాన్సన్ తన స్వంత రాష్ట్రమైన టెక్సాస్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొనటంతో తిరిగి రాజకీయాలలో ప్రవేశించారు.

టెక్సాస్ ప్రతినిధుల్ని, అమెరికా సెనేట్‌లోని ఒక సీటుకు పోటీ చేస్తున్న డెమోక్రాట్ పార్టీ అభ్యర్థి లాయిడ్ బెంట్సన్‌ను బలపరుస్తూ ఎన్నికల ప్రచార సభతో పాల్గొనటంతో ఆయన తన అభిప్రాయాలను పూర్తిగా మార్చివేసుకున్నారు.

దీనితో అమెరికా అధ్యక్షులు విక్సన్‌తో జాన్సన్ రాజకీయంగా తలపడవచ్చునని తెలుస్తున్నది.

తుని లో బస్సు ప్రమాదంలో 42 మంది మృతి
హిమాచల్ ప్రదేశ్‌లో దుర్ఘటన

సిమ్లా అక్టోబరు 9

హిమాచల్ ప్రదేశ్‌లో ఛాంబా జిల్లాలో నేడు ఒకబస్సు ప్రమాదంలో 42 మంది ప్రయాణీకులు మరణించారు.

ఈ బస్సులో 52 మంది ప్రయాణిస్తున్నారనీ, ప్రమాదం జరిగినచోట అక్కడికక్కడే 35 మంది చనిపోయారనీ, అనుమతికి తరలిస్తున్న సమయంలో గాయపడినవారిలో ఏడుగురు చనిపోయారని అధికార పూర్వకంగా తెలియజేస్తున్నది.

మిగతా పదిమంది ప్రయాణీకులను అసుపత్రిలో చేర్చారు.

ఈ బస్సు దాదాపు వెళ్ళుతుండగా ప్రమాదం జరిగిన ప్రాంతం సిమ్లాకుదాదాపు 200 మైళ్ళ దూరంలో వుంటుంది. బస్సులో మొత్తం 52 మంది ప్రయాణీకులు వున్నారని ప్రత్యక్ష సాక్షులు తెలియజేస్తున్నారు.

బస్సు 200 అడుగుల లోతుగల లోయలో పడి పూర్తిగా ధ్వంసమైపోయిందని తనకు పర్యవసానం అందిందని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి శ్రీ హరిరామ్ ఎ. టి. ఐ, విలేకరికి తెలిపారు.

గత జూలై నెలలో బస్సు ప్రమాదం జరిగి అదే స్థలంలో 18 మంది చనిపోయారని మంత్రి అన్నారు.

సూర్యపేట మున్సిపల్ కౌన్సిల్‌పై ఆరోపణలు ఖండన

పెద్దాపురం, అక్టోబరు 7

సూర్యపేట మున్సిపాలిటీ ఇండ్ల పన్నులపై పునర్నిర్ణయం జరుగుతున్న సమయంలో అధిక పన్నులు వేస్తున్నారని, మున్సిపల్ కౌన్సిల్‌పై కాంగ్రెసు వారు ఆరోపిస్తూ ప్రచారం సాగించిన నేపథ్యంలో ఈ నెల మున్సిపల్ కౌన్సిల్ శ్రీ ఆదప అప్పారావు అధ్యక్షతన బహిరంగసభ జరిగింది.

సభలో మున్సిపల్ చైర్మన్ శ్రీ ఉండవిల్లి నారాయణమూర్తి మాట్లాడుతూ ఈ పునర్నిర్ణయానికి కౌన్సిల్‌కు ఎలాంటి సంబంధంలేదని. ప్రభుత్వం నూతనంగా తయారుచేసిన మున్సిపల్ చట్టాన్ని అనుసరి కానక సభ్యులుగా శ్రీ మహ్మద్ ఇస్మాయిల్ అనేవారు యీ నాడు అదనపు పన్నులు విధిస్తున్నారని చెప్పటంలో అర్థం లేదని అన్నారు.

కౌన్సిల్ ప్రతిపక్షం చేస్తున్న ఆరోపణలు నిరాధారమని పోరాహరణంగా ఎనిమిదాయి. తర్వాత శ్రీయుతులు మరిపెడ్డి నన్నాపిరావు, వానం చెట్టి సత్తిరాజు, నామని వెంకటరెడ్డి ప్రసంగించారు.

నక్సలైట్స్ పేరుతో అరెస్టులు

పెద్దాపురం, అక్టోబరు 7

నక్సలైట్లనే పేరుతో ఈ క్రింది పేర్లున్న ఐదుగురు 5 మందిని నెల్లిపాడు 24వ పోలీసులు అరెస్టు చేసినట్లు తేలియ వచ్చింది.

దొంకరాయి గిరిజన సంఘ అధ్యక్షులు శ్రీ కె. సి. శాంతిరాజు, అహ్మద్ లాలాజీ (కాకినాడ), నేలపండి బ్రహ్మం(రాజమండ్రి) పుత్సల పీర్రాజు (మారేడుమిల్లి), పరిదే గంగారావు (రాజమండ్రి), తిరుమలశెట్టి తోగారాజు (కాకినాడ), గంగా వెంకటరావు (మారేడుమిల్లి), పిలవల్లి పీర భద్రరావు (కాకినాడ).

బస్సు ప్రమాదం
నిజామాబాద్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ చర్య ఖండన

నిజామాబాద్, అక్టోబరు 7

పద్మాంగ్రామ యువజన సమాజ్య కార్యకర్తలను నిజామాబాదు పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టరు అమానుషంగా కొట్టిన చర్యను ఖండిస్తూ ఆయనను వెంటనే సస్పెండ్ చేయవలసిందిగా నిజామాబాద్ జిల్లా హమాలీల యూనియన్ ఒక తీర్మానంలో డిమాండ్ చేసింది.

యువకులంతా ప్రశాంతంగా వుండాలని కూడా తీర్మానంలో విజ్ఞప్తి చేసింది. నిజామాబాద్ కార్మికవర్గమంతా తమకు అండగా వుంటుందని. అలా అమానుషంగా ప్రవర్తించటాన్ని ఆవటానికి తగిన కార్యాచరణ తీసుకుంటుందని అతీమానం యువకులకు తెలియజేశాడు.

కుటుంబ నియంత్రణ పక్షోత్సవాలు
మచిలీపట్నంలో

మచిలీపట్నం, అక్టోబరు 7

కుటుంబ నియంత్రణ పక్షోత్సవాల సందర్భంగా మచిలీపట్నంలోని పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో 29 న జ్యోతి పరంపరతో నృత్య ప్రదర్శన యివ్వబడింది.

కుటుంబనియంత్రణపై శ్రీ వి. హెచ్. సోమలింగేశ్వరరావు రాసిన 'అనాథం' నాటికను జిల్లా వైద్య ఆరోగ్య డ్రమెటిక్ ఆసోసియేషన్ వారు ప్రదర్

1970-71లో మీ అదృష్టం

మీ కిష్టమైన పుష్పనేరు తెలుపుతూ మీ విడువామాతో ఒక కార్డు వ్రాయండి. రానున్న 12 నెలల్లో మీ వ్యాపారంలో లాభపడ్డారు. ఉద్యోగంలో ప్రమోషన్లు, ట్రాన్స్‌ఫర్లు, జననం వివాహం మొదలగు వాటికి సలహాలు దుష్ట శక్తులదారినుండి నివారణ ఉపాయాలు తెలుపుతూ ఒక పాత్రిక రు.-1-25 లకు మాత్రమే (పోస్టేజీ ఆదనం) పంపబడును. ఒకసారి ఎయత్నంచేసి చూడండి.

PT. DEVDUTT SHASTRI
Raj Jyotishi (vav) P. B. 86,
Jullundur City.

శ్రీశైలం ప్రాజెక్టు కార్మికుల ప్రదర్శన

గవర్నరుకు మెమొరాండం: ప్రాజెక్టు చీఫ్ ఇంజనీరు వద్దకు రాయబారం

శ్రీశైలం, అక్టోబరు 9

రాష్ట్రగవర్నరు ఈనెల 6వ తేదీన శ్రీశైలంప్రాజెక్టు సందర్శించ వచ్చిన సందర్భంగా శ్రీశైలం ప్రాజెక్టు కార్మికులు ఊరేగింపుగా వెళ్ళి ఆయనకు ఒక మెమొరాండం ఇచ్చారు.

యూనియన్ కార్యాలయం నుండి బయల్దేరవలసిన ఊరేగింపులో అన్ని వర్గాలకు చెందిన కార్మికులు 1200 మంది పాల్గొన్నారు.

ఊరేగింపును శ్రీయుత పరవస్తు చిన్నపేరేశ్వర రావు, ఫోర్‌మాన్ సంఘం కార్యదర్శి (10 సంవత్సరాలు) నాగమణి నాయకత్వం వహించారు.

రిప్రెజెంటేషను ఉపసంహరించాలి.

ప్రాజెక్టు ప్రయోజనాలు పొందే ఖరీదైన వసతులు కార్మికులకు కూడా కల్పించాలి అంటూ నినాదాలిచ్చారు.

ఊరేగింపు అనంతరం యూనియన్ ఆఫీసు వద్ద జరిగిన సభలో యూనియన్ కార్యదర్శి శ్రీ ఎం. కరుణాకర్ మాట్లాడుతూ కార్మిక వర్గం విరుచుకుపడుతూ దృఢ సంకల్పంతో, చైతన్య యుతంగా రిప్రెజెంటేషను వ్యతిరేక ఉద్యమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

సాయంత్రం 6 గంటలకు గవర్నరు వద్దకు వెళ్ళిన రాయబార వర్గంలో శ్రీయుతులు జె. వర్మన్న, కొన్నకోటి వెంకట్, ఎం. కరుణాకర్, రాజా వున్నారు.

మెమొరాండంలోని ప్రధాన కోర్కెలు రిప్రెజెంటేషనుపై పూర్తి వివరాలను గవర్నరుకు చెప్పారు. తాము హైదరాబాద్ వెళ్ళి మంత్రి శ్రీ కృష్ణమూర్తి నాయుడు విడిదిలో సంప్రదించి, కార్మికులకు న్యాయం జరిగేలా చూస్తానని వాగ్దానం చేశారు.

ఉద్యమాన్ని విరమించవలసిందిగా రాయబారులకు విజ్ఞప్తి చేశారు. దానికి ప్రతిపక్షం తమ కనీస కోర్కెల నెరవేరేవరకు ఉద్యమాన్ని కొనసాగిస్తూ ఉండాలని నిర్ణయించారని, అందుకు తమ సహకారం కావాలని విజ్ఞప్తి చేశారు.

చీఫ్ ఇంజనీర్‌తో రాయబారం

ప్రాజెక్టు చీఫ్ ఇంజనీరువద్దకు శ్రీయుతులు భాస్కర్‌రావు, వెంకట్రాజు తదితరులతో రాయబారం వెళ్ళి రిప్రెజెంటేషనుపై చర్చించారు.

చీఫ్ ఇంజనీర్ రిప్రెజెంటేషను అన్యాయమని అంగీకరిస్తూ ప్రాజెక్టులో పనిచేస్తున్నంతకాలం ఇంజనీర్లు పనిచేసిన విధి నిర్వహణలు చూసి, రిప్రెజెంటేషను చేసినందువల్ల తాపేమీ చేయలేక పోయానని, తిరిగి మీరు కనీస కోర్కెల నెరవేర్చటట్లు ప్రయత్నిస్తానని అన్నారు.

పోలీసు రెవిన్యూ అధికారుల విజ్ఞప్తి

అదే రోజు సాయంత్రం ప్రాజెక్టు చీఫ్ ఇంజనీరును పోలీసు సూపరింటెండెంటు, రెవిన్యూ డివిజనల్ అధికారి గెస్ట్ హౌసుకు పిలిపించి, కాంటియరుగా జరుగుతున్న ఈ పుష్పమాన్ని యింకెంతకాలమో జరుగకుండా యూనియన్ నాయకులతో ఒప్పందం జరిగేలా త్వరగా ప్రయత్నించమని చెప్పారు.

ఈ ఉద్యమం మరింత ఎక్కువ కాలం సాగితే అనేక ఇబ్బందులకు గురి కావలసి వస్తుందని వారు హెచ్చరించారు.

వంశపారంపర్య లక్షణాలకు హేతువైన జీవకణం ఉత్పత్తి

జపాన్ శాస్త్రవేత్తలచే

టోక్యో, అక్టోబరు 10

మానవ జీవకణాలు వంశపారంపర్య లక్షణాలకు హేతువైన "రిబోన్యూక్లియ ఆసిడ్"ను కృత్రిమంగా రూపొందించటంలో జపాన్ శాస్త్రవేత్తల బృందం విజయాన్ని సాధించింది.

ఒసాకా యూనివర్సిటీ శాస్త్రవేత్తల బృందం టోక్యోలో ఏర్పాటు చేసిన 41 జపాన్ బయోకెమికల్ కాంగ్రెస సమావేశంలో ఈ విషయాన్ని ప్రకటించారు. ఒసాకా యూనివర్సిటీ లెక్చరర్‌గా పని చేస్తున్న ప్రొఫెసర్ మిసుమి ఒబసూకా ఈ కాంగ్రెసును నిర్వహిస్తున్నారు.

మిసుమి ఒబసూకా "టాన్స్ఫర్ రిబోన్యూక్లిక్ ఆసిడ్" అనే మరో నత్రిడి పదార్థాన్ని కూడా కృత్రిమంగా రూపొందించారు. మానవ జీవకణాలలో ఈ కృత్రిమ పదార్థం లిమిలో ఆసిడ్ అనే పదార్థ పుంజం. ఈ కృత్రిమ పదార్థం ప్రొటీన్ల ఉత్పత్తి చేస్తుంది. అమినోఆసిడ్ హ్యూమరికి దెబ్బ తలాన్సైన్ అనే పదార్థం ఈ కృత్రిమ పదార్థంలో పుంజం కాబట్టి దానికి అలాన్సైన్-టి-ఆర్ యన్. ఎ అని పేరిస్తారు.

టోక్యోలో ఏర్పాటు చేస్తున్న భారతీయ శాస్త్రవేత్త డాక్టర్ హరగోవింద ఖొరానా రిబోన్యూక్లియన్ యాసిడ్‌ను రూపొందించడంలో విజయవంతం అయిన విషయం వారసులకు విదితమే. డాక్టర్ ఖొరానా మూడు జీవకణాలను సంధానపరచే ఎన్జైమ్‌ను కనుగొన్నారు.

సహజసిద్ధమైన జీవకణంతో పోలిస్తుందే విధంగా ఆమ్లన్యూక్లియోటైడ్‌లను కృత్రిమంగా జపాన్ శాస్త్రవేత్తలు అనుసంధానం చేయటంలో కృతకృత్యులయ్యారు. ఆమ్లన్యూక్లియోటైడ్‌లను కృత్రిమంగా సంధానించి వాటిలో ఇదే ప్రథమమని జపాన్ శాస్త్రవేత్తలు పేర్కొన్నారు.

డాక్టర్ ఒబసూకా 1933, 1947 మధ్య కాలంలో డాక్టర్ ఖొరానా వద్ద పనిచేస్తున్నారు. ప్రస్తుతం ఆసిడ్‌తో రెండు న్యూక్లియోటైడ్‌లను సంధానం చేయవచ్చునని డాక్టర్ ఒబసూకా అన్నారు.

పాత్రికేయుల సహకార సంఘాలు

— కేంద్రమంత్రి రఘునాథరెడ్డి పిలుపు

అహమ్మదాబాద్, అక్టోబరు 10

పత్రికలపై జరుగుతున్న దాడులను అడ్డుకోలేకపోతే పత్రికలు, పత్రికా సంస్థలు నెలకొల్పుకొనవలసిందిగా కేంద్ర కంపెనీ వ్యవహారాల మంత్రి శ్రీ కె. వి. రఘునాథరెడ్డి పత్రికా రచయితలకు సూచించారు.

ఈనాడు పాత్రికేయులు సహకార సంఘాలు ఏర్పాటు చేసుకుంటే ఆర్థిక సంస్థలు ముందుకు రావాలని శ్రీ రెడ్డి అన్నారు. గుజరాత్ పాత్రికేయుల యూనియన్ ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ రెడ్డి పైవిధంగా అన్నారు.

మహారాష్ట్ర ప్రెస్ కమిషన్ సూచించినట్లు వార్తా పత్రికలపై గుర్తు పెట్టబడినదాన్ని యాజమాన్య ప్రచురణను నేను గుర్తించవలసిన అవసరముందని శ్రీ రెడ్డి అన్నారు.

ప్రజాస్వామ్య సోషలిస్టు సమాజ నిర్మాణానికి పాటుపడవలసిందిగా శ్రీ రెడ్డి పాత్రికేయులను కోరారు. అభివృద్ధి పథకాలకు శక్తులు మహత్తర కృషిని ఏర్పాటుచేసి దానికే ప్రచారాలు చేస్తుండగా అవినీతి అనేది ఎప్పటికైనా అవసరం అని శ్రీరెడ్డి అన్నారు.

పత్రికా స్వాతంత్ర్యపై స్వార్థపరులు పట్టు కొనగించేందుకు అవసరమైన కంపెనీ చట్టాలను సవరించటాన్ని వ్యతిరేకిస్తున్నారా అన్న ప్రశ్నకు జవాబిస్తూ ప్రభుత్వం ఈ సమస్య పరిష్కారంకోసం ప్రయత్నం చేస్తుందని శ్రీ రెడ్డి అన్నారు.

తమిళనాడు పాత్రికేయుల యూనియన్ అధ్యక్షులు శ్రీ వాసుదేవ్ మహాజనాయకత్వాన ఒక ప్రతినిధి వర్గం శ్రీ రెడ్డిని కలుసుకున్నది. సమావేశంలో వార్తా పత్రికలున్న స్థానాల దృష్ట్యా పత్రికలను నడిపేందుకు ఒక ప్రత్యేక చట్టం వుండాలన్న వారి కోర్కెను సానుభూతితో పరిశీలిస్తామని శ్రీ రెడ్డి హామీ ఇచ్చారు.

మిశ్రమ ఆర్థిక విధానం

అహమ్మదాబాద్, అక్టోబరు 9

రాజ్యాంగ చట్టపరిధికిలోనూ, రాజ్యాంగ విధానంలో అదేశ సూత్రాలలోనూ వున్న ప్రయోజనాలను లక్ష్యాలను ధ్వంసం చేసేందుకు ప్రాథమిక హక్కులను దుర్వినియోగపరచే అవకాశమున్నదని కేంద్ర పారిశ్రామిక కార్యనిర్వాహక మంత్రి శ్రీ రఘునాథ రెడ్డి వేడుకుంటూ హెచ్చరించారు.

హెచ్.టి.లిమిటెడ్ ఏర్పాటుచేసిన సన్మానంలో "మిశ్రమ ఆర్థికవిధానం, దీనిలో చట్టాలు" సాంఘిక సూత్రాలు" అన్న అంశం మీద మాట్లాడుతూ, ఆదేశ సూత్రాలను అమలుపరచడం ప్రాథమిక హక్కులను అడ్డుపడ నివ్వకూడదు అన్నారు.

"సాంఘిక సూత్రాలను అనుసరణంగా చట్టాలు మారేవరకూ వుండాలి. చట్టం చేసేటప్పుడు కోపం చేయబడింది కాని. చట్టాలు కోపం మనుషులు కాదు" అని ఆయన చెప్పారు.

ఉత్పత్తి సాధనాలన్నిటినీ ప్రభుత్వమే అధీనం చేసుకోవటం అనేది ఆర్థికంగా మిశ్రమ ఆర్థిక విధానం కొన్నాళ్ళు అమలు చేయాలనే వాళ్ళ అభిప్రాయాన్ని కాని ఇంతవరకు మిశ్రమ ఆర్థిక విధానం ప్రయోజనకరంగా అభివృద్ధిపరచే ఉపకరించిందని ఆయన అన్నారు.

కేరళ కాంగ్రెసుకు శ్రీ ఫుని రాజీనామా

ముస్లిమ్ లీగ్‌లో చేరటానికి నిర్ణయం

కోజికోడ్, అక్టోబరు 10

కేరళ కాంగ్రెస్ రాష్ట్రకమిటీ అధ్యక్షులు శ్రీ కె. హసన్ ఫుని కేరళ కాంగ్రెస్ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా ఇచ్చారు. అయన ముస్లిమ్ లీగ్‌లో చేరటానికి నిశ్చయించుకున్నారు.

శ్రీ ఫుని పదోన్నతి చేస్తూ కొనసాగుతారు. ఇదివరకూ కేరళ కాంగ్రెసు మాన్యులుగా రమణ్య సంబంధాలు పెట్టుకున్నందుకు నిరసనగా తాను రాజీనామా చేస్తున్నట్లు తెలియచేశారు. కేరళ కాంగ్రెస్ రాష్ట్రంలో కొట్టాయం ప్రమోటరులే కాంక్షిస్తున్నారు అయ్యారు అన్నారు.

కేవలం యునైటెడ్ మాత్రమే దేశభక్తి, మైనారిటీ ప్రయోజనాలను కాపాడగలదని అంటున్నారు అంటున్నారు. ముస్లిం లీగ్‌లో చేరటానికి నిశ్చయించుకున్నానని శ్రీ ఫుని తెలియజేశారు.

కావలెను

మా నాపేర్లు ప్రొడక్షను రు. 300/-లు విలువ జీతం ఎద్దతిమీద జిల్లావారీగా పెట్టుటకు కావలెను. ఇంగ్లీషులో దరఖాస్తు చేయండి.

MODERN TRADERS
P B 1095
COIMBATORE-12.

EDUCATIONAL

Account Test (Andhra Pradesh) for Special & Departmental Tests - Summaries, Previous years Questions / Answers Available

Prospectus Free Apply
ACCOUNT TEST INSTITUTE
Egmore, Madras-8.

'రాత్రి పెరటినుంచి ఆలస్యంగా వెళ్లారా? మా శ్రీమతికి కోపంవచ్చింది! ఇదాళ వంట కూడా చెయ్యలేదు!...'

'సాయంత్రం ఇంటికి వెళ్ళేప్పుడు శ్రీదేవి సినిమా టిక్కెట్లు రెండు కొనుక్కుని వెళ్లు... ఆవిడిమీద అంటే అడవాళ్లు తెగమోజా పడుతున్నారు!!...'

SUVARNA

నిడదవోలు పురపాలక సంఘము

టెండరు నోటీసు

నిడదవోలు పురపాలకసంఘ ఎరియాలో యీ క్రింద నుదహరించిన బిల్డింగు పనులకు సీలువేసి పిలిచిన టెండర్లు తి. 5.11.1970 మధ్యాహ్నం 4.00 గంటల వరకు తీసుకొనబడును. అదేరోజు టెండర్లు సాయంకాలం గం॥ 4.30 లకు తెరవబడును. టెండరు వరకులు ఇతర వివరములు ఆఫీసు పనివేళలు కాలములో తెలుసుకొనవచ్చును. ఒక్కొక్క పనికి రు. 2/-లు మునిసిపల్ ట్రెజరీలో జమకట్టిన పెడ్యూలు ఫారములు సప్లయి చేయబడును.

క్ర సం.	పని వివరము	హామీ చేయ వలసిన కాలము	ఎస్టిమేటు మొత్తం రూ.	టెండరు కట్టవలసిన డిపాజిట్టు రూ.
1.	పాపు కొట్లు మరియు మున్సిపల్ ఆఫీసు బిల్డింగు, (పాపు-కం-ఆఫీసు బిల్డింగు)	31.3.71	2,43,000/-	12,400/-
2.	పురపాలక సంఘ ఎరియాలో 12 వ వార్డులో శ్రీకాంతర్లి రామచంద్రుడు మాతా శిశు సంక్షేమకేంద్రం భవనం కట్టుట.	31.3.71	37,500/-	1875/-

షరతులు: (1) R. C. C. పిల్లరు, స్లాబులు, చజ్జలు మరియు బిల్డింగుకు కావలసిన మెటీరియల్సు కంట్రాక్టరే తెచ్చుకొనవలెను.

(2) పాటు పనులు కానివి ఏరేంజిమెంట్సు లోపల బయట ఎలక్ట్రిసిటీ ఎరేంజిమెంట్సు కంట్రాక్టరే చేయవలెను.

(సం.) పి. జగన్నాథం బి. కాం.
కార్యదర్శి.
నిడదవోలు, 7.10.70.



మిరప పండించే వ్యవసాయదారులకు ముఖ్యమైనది

మిరపకు వచ్చే ముడుత, కాయదొలిచే పురుగు ఇతర అన్ని చీడలను గొప్పగా నివారిస్తుంది

ఫాలిడాల్ పొడి

ముడుత తెగులే ముఖ్యం అయితే తప్పక ఎక్కువ కాలం రక్షణ యిస్తుంది.

మెటాసిస్టాక్స్

మిరపకు వచ్చే అన్ని చీడలపైనా ఎక్కువ కాలం బాగా మందు పనిచెయ్యాలంటే వాడండి.

మెటాసిడ్ కాంబి పొడి

ఎప్పుడూనూ ఫాలిడాల్ పొడి, మెటాసిస్టాక్స్, మెటాసిడ్ కాంబిలను వాటి ప్రతి ప్యాక్‌తో వున్న కరపత్రాన్ని చదివి అప్లై చేయండి.

మిరప పండించే వ్యవసాయదారులు

ఎక్కువ మిరప పంట కొరకు సరియైన సమయంలో వాడుతారు.

BAYER నాణ్యతగల బేయర్ క్రిమిసంహారక మందులు

4/222 (JCO)

పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనాయుడు

నాగేశ్వరరావు తూర్పు కృష్ణాజిల్లా ఎస్. టి. సంఘ అధ్యక్షులు శ్రీ ఎ. వి. ఎస్. సోమయాజులు, ఉపాధ్యాయ నాయకులు శ్రీ వి. వి. వి. నాగేశ్వరరావు, కార్మిక నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ శ్రీకుందేటి సుబ్బారావు తదితరులు కూడా ప్రసంగించారు.

జోర్డాన్‌లో 13 మంది పాకిస్తానీయులమృతి

ఇస్లామాబాద్, అక్టోబరు 10

జోర్డాన్‌లో యిటీవల జరిగిన అంతర్యుద్ధంలో 13 మంది పాకిస్తానీయులు అసువులు బోయారు.

ఈ విషయాన్ని విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రకటించింది.

గుంటూరు ప్రాంతమందలి మూత్రరోగులకు శుభవార్త!

అన్నం, పంచదార నిషేధంలేదు!

డయాబిటీస్ (మూత్రరోగం) నయంచేయుటకు భారతదేశమంతటా వంశపారంపర్య ప్రఖ్యాతిపొందిన శ్రీ ఎస్. ఎమ్. కాద్రి గుంటూరులో కొద్దిరోజులుమాత్రమే వైద్యంచేస్తున్నారు. కొద్ది మోతాదులోనే గుణం కనుపించడం ఈ మహత్తర వైద్యమునందే నవనవోన్మేషం జనియించుట. మీరు జీవితమును పొందండి.

అధికాంతోషతో సంప్రదించుటకేళ:
ఉ॥ 9 నుండి 1 గం॥, రాత్రి 4 నుండి 7 గం॥ వరకు.

ఎమ్. ఎస్. నాథ్ మేనేజరు, హైదరాబాదు.2.
ఎస్. ఎమ్. కాద్రి, హోటల్ శంకర్, బ్రాడీపేట, గుంటూరు, ఫోన్ : 21916.

SUVARNA

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు (ప్రాజెక్టుల విభాగము)

సూపరింటెండింగు ఇంజనీరు వారి ఆఫీసు నాగార్జునసాగర్ కెనాల్సు సర్కిలు

మధిర (వస్తుతము) విజయవాడ-2

టెండరు నోటీసు

నెంబరు : 2/70-71

ఈ దిగువ నుదహరించబడిన పనులకుగాను సీలువేసిన టెండర్లు విడివిడిగా యీ దిగువ సంతకము చేసినవారికి తి. 12-11-1970 సాయంత్రము 4 గంటలవరకు తీసికొనబడి అదేరోజు సాయంత్రము 4.30 గంటలకు తెరవబడును.

అయిటం నెం.	పని పేరు	ఎర్నెస్టు మనీ డిపాజిట్టు రూ॥ లలో	ఒక టెండరు పారం ఖరీదు రూ॥ లలో	పని పూర్తి చేయుటకు కాల పరిమితి	కంట్రాక్టు పారం
(1)	21 వ మైనర్ బ్రాంచి కెనాల్ కి. 20.117 నుండి కి. 20.922 (మై 12/4 నుండి 13/0) వరకు మట్టి త్రవ్వకపు పని.	10,750	20.00	1 సంవత్సరము	L. S
(2)	21 వ మైనర్ బ్రాంచి కెనాల్ కి. 28.988 నుండి కి. 29.774 మై (18/0 నుండి 18/4) వరకు మట్టి త్రవ్వకపు పని.	31,000	20.00	1 సంవత్సరము	L. S
(3)	పెంపరరీ 'E. E' టైపు క్వార్టరు — 1 పెంపరరీ 'A. E' టైపు క్వార్టర్లు — 2 పెంపరరీ 'A' టైపు క్వార్టర్లు — 8 కల్లూరుగూడెం నాగార్జునసాగరు కెనాల్సు కాలనీలో కట్టుట	2,425	20.00	6 నెలలు	L. S
(4)	పెంపరరీ 'B' టైపు క్వార్టర్లు — 14 పెంపరరీ 'C' టైపు క్వార్టర్లు — 12 కల్లూరుగూడెం నాగార్జునసాగరు కెనాల్సు కాలనీలో కట్టుట.	2,600	20.00	6 నెలలు	L. S

(1) టెండరు ఫారములు ఖరీదు పే అండ్ అకౌంట్సు ఆఫీసు నాగార్జునసాగరు ప్రాజెక్టు జగ్గయ్యపేట; కృష్ణాజిల్లావారిపేర స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా లేక స్టేట్‌బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ చెల్లించినదని డిమాండు డ్రాఫ్టు టెండరు షెడ్యూలు కొరకు దాఖలు చేసికొను అర్జీతో జతపరచవలయును. సదరు అర్జీలు తి. 5.11.70 వరకు అంగీకరించబడును. టెండరు ఫారముల ఖరీదు డిమాండు డ్రాఫ్టు రూపములో పైన ఉదహరించిన ప్రకారము టెండరు షెడ్యూలు కొరకు దాఖలు చేసినాను అర్జీతో జతపరచకపోయినచో, లేక అర్జీలు 5.11.70 తరువాత చేరినచో అట్టి అర్జీలు అంగీకరించబడవు. టెండరు ఫారములు ఆఫీసు పనివేళ దినములలో ఉదయం 10.30 నుండి సాయంత్రం 5.00 గం॥ వరకు తి. 5.11.70 తరువాత యివ్వబడును. టెండరు ఫారములను అర్జీదారులుగాని, వారిచేత అనుమతి పొందబడిన ఏజెంట్లుగాని యీ ఆఫీసునుండి పొందవచ్చును. ప్రత్యేకముగా అర్జీలతో కోరబడితేతప్ప టెండరు షెడ్యూలు తపాలాద్వారా పంపబడదు. టెండరు షెడ్యూలు తపాలాద్వారా పంపబడుటకుగాను ప్రతి పనికి సంబంధించిన టెండరు షెడ్యూలుకు మరియొక రూ. 5.00 (అక్షరాలా ఐదు రూపాయలు మాత్రము) ఎక్కువ కట్టబడిన డిమాండు డ్రాఫ్టు పంపవలయును.

టెండరు షెడ్యూలు పోయినను లేక చెయబడ్డారు కాన్యములను యీ దిగువ సంతకపుదారు ఏమాత్రమూ బాధ్యత వహించజాలరు.

(2) టెండరు ఫారములు ఖరీదు ఎట్టి సరిస్థితులలోనూ తిరిగి యివ్వబడదు.

(3) డిపాజిట్టుమొత్తములకు సరిగా చేయబడిన విస్తృత ఫారములలో మాత్రమే టెండరులు సీలువేసబడిన కవరులో సమర్పించుకొనవలయును. సీలు చేయబడిన కవరుపై టెండరు మరియు ఎవరిచే వ్రాయబడినది.

(4) పైన ఉదహరించబడిన ఎర్నెస్టుమనీ డిపాజిట్టు స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా/హైదరాబాదు పే అండ్ అకౌంట్సు ఆఫీసు, నాగార్జునసాగరు ప్రాజెక్టు, జగ్గయ్యపేట వారిపేర కట్టి సరిపడు డిమాండు డ్రాఫ్టు టెండరు ఇతరత్ర వలయును.

(5) టెండరులు పై నుదహరించబడిన 3 క్లాజులు ప్రకారము లేకపోయినచో పూర్తిగా తిరస్కరించబడును.

(6) టెండరులు మరీ ఎక్కువ లేక మరీ తక్కువ రేటులో వున్నయెడల అట్టి టెండరులూను తిరస్కరించబడును.

(7) కంట్రాక్టరు ఇన్‌కమ్‌టాక్సు క్లియరెన్సు సర్టిఫికెట్టును సమర్పించినట్లయితే ఎగిమెంటుమీద సంతకము చేసిన అదనపు లోపంగాని లేక పైపైన బిల్లు చేసేయకోరక సమర్పించదలచేయ ముందుగా (ఏది ముందు అయితే అది) దాఖలు చేయవలయును.

(8) అన్ని టెండర్లనుగాని, యే ఒక్క టెండరుగాని పూర్తిగా లేక కొన్ని భాగములుగాని ఏ కారణము తెలుపకుండగనే తిరస్కరించు అధికారము సూపరింటెండింగు ఇంజనీరు నాగార్జునసాగరు కెనాల్సు సర్కిలు, మధిర (వస్తుతము) విజయవాడ 2 వారికి గలదు.

(9) చీఫ్ ఇంజనీరు నాగార్జునసాగరు కెనాల్సు వద్ద రూ. 50,000 (అక్షరాలా యేబదివేల రూపాయలు మాత్రము) విలువగల డిపాజిట్టుకట్టి సరియైన ఒకటిరెండు క్రమములో సదరు సంతకముచేసినచో అట్టివారు తగ్గింపులేకుండ డిపాజిట్టుకట్టుటకు అర్హులగుదురు.

(10) టెండరు షెడ్యూలులోగల అప్లికేషను దాఖలుచేసినవారు అర్జీదారులు క్లాసు I లేక II లేక III సివిల్ కంట్రాక్టర్లుగా ఆంధ్రప్రదేశ్‌లో రిజిస్టరు గాబడియుండి తత్సంబంధమైన సర్టిఫికెట్టు టెండరు షెడ్యూలు కొరకు దాఖలు చేసికొనవలెను లేక అర్జీతో జతపరచవలెను. క్లాసు III గా రిజిస్టరు గాబడిన కంట్రాక్టర్లుపైన ఉదహరించబడిన అయిటం 1 మరియు 2, పనులు చేయుటకు అర్హులుగానుండు.

(సం) ఎ. యస్. కామేశ్వరరావు,
సూపరింటెండింగు ఇంజనీరు (I/C)
నాగార్జునసాగర్ కెనాల్సు సర్కిలు
మధిర (వస్తుతము) విజయవాడ-2
6-10-70

ఆంధ్రా సైంటిఫిక్ కంపెనీ

"కేంద్ర ప్రభుత్వ స్వాధీనానికై డిమాండ్"

బందరు అఖిలపక్షపక్ష ఏకగ్రీవ తీర్మానం

బందరు, అక్టోబరు 9

ఆంధ్రా సైంటిఫిక్ కంపెనీని వెంటనే కేంద్రప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని, అప్పటివరకు కార్మికులకు తాత్కాలిక సహాయం చెయ్యాలని కోరుతూ బందరులో జరిగిన అఖిలపక్ష సభ ఏకగ్రీవంగా తీర్మానించింది.

బందరు పుర మందిరంలో మున్సిపల్ వైస్‌ఛైర్మన్ శ్రీ ఎస్. వి. గోపాలరావు అధ్యక్షతన ఈ వెంటనే జరిగిన ఈ అఖిలపక్ష సభ జరిగింది.

సభకు అన్ని రాజకీయ పార్టీలు, ప్రముఖులు కార్మిక, ప్రజా సంఘాల నాయకులు హాజరయ్యారు.

రాష్ట్రపక్ష సభ్యులు శ్రీ కోనేరుని పూర్ణచంద్రరావు కంపెనీని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవటానికి కేంద్రం తీసుకోవటానికి ఆగాలని వ్యక్తం చేశారు.

కంపెనీ employees యూనియన్ అధ్యక్షులు శ్రీ టి. వి. వి. సుబ్బారావుగారు కార్మికులు జీతాలకూడ లేక బాధపడుతున్నారని, అన్ని పార్టీలు, కార్మికసంస్థలు ఈ కంపెనీని ప్రభుత్వం తీసుకోనేలా ఆందోళన చేయాలని కోరారు.

శ్రీ కప్పా వెంకటరామయ్య, కార్మికుల తరఫున, చైతన్యాన్ని అభినందించారు.

కమ్యూనిస్టు పార్టీ నాయకులు శ్రీ మోపర్తి హరిరావు మాట్లాడుతూ కార్మికులు, ప్రజలు అంతా ఏకమై తీవ్రమైన ఆందోళన చేస్తేగాని ప్రభుత్వం కదలదని, అందుకు ఎట్టి త్యాగాలకైనా సిద్ధం కావాలని అన్నారు.

పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనాయుడు నాగేశ్వరరావు, తూర్పు కృష్ణాజిల్లా ఎస్. టి. సంఘ అధ్యక్షులు శ్రీ ఎ. వి. ఎస్. సోమయాజులు, ఉపాధ్యాయ నాయకులు శ్రీ వి. వి. వి. నాగేశ్వరరావు, కార్మిక నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ శ్రీకుందేటి సుబ్బారావు తదితరులు కూడా ప్రసంగించారు.

కొచ్చిన్ రిఫైనరీస్ లిమిటెడ్ ఉద్యోగుల సమ్మె విరమణ

కార్మికమంత్రి సమక్షంలో తగాదా పరిష్కారం

కొచ్చిన్, అక్టోబరు 10

మానేజ్‌మెంటుకూ, మూడు అట్టి కర్మాగార ఉద్యోగులకు మధ్య తగాదా పరిష్కారమైనందున ప్రభుత్వ రంగంలోని కొచ్చిన్ రిఫైనరీస్ లిమిటెడ్‌లోని 300 మంది ఉద్యోగులు 51 రోజులుగా సాగిస్తున్న సమ్మెను విరమించారు.

రాష్ట్ర కార్మికమంత్రి బేబీజాన్ సమక్షంలో నిన్న జరిగిన సంప్రదింపుల సమావేశంలో ఈ తగాదా పరిష్కారమైంది.

పనిచేసే స్థలాన్ని శుభ్రం చెయ్యమని ఫిట్టర్‌ను సూచించినందుకు అదేరోజున ఫిట్టరు విరోధించాడు, దానిమీద ఆతణ్ణి బర్తరఫ్ చేయడం జరిగింది. బర్తరఫ్‌తో సమ్మె ప్రారంభమైంది.

ఇప్పుడు పరిష్కారం ఒప్పందంప్రకారం మళ్ళీ ఫిట్టరును నియమించేస్తాయి. కాని ఫిట్టరు శిక్షణ పత్రాన్నిరాని యివ్వవలసి వుంటుంది.

మేనేజ్‌మెంటు ఇకముందు ఫిట్టరు దుకుడు ప్రవర్తన చేసే పని అప్పగించడ కుండా వుండటానికి అంగీకరించింది.

అక్టోబరు 13 మంది ఉద్యోగులు దాదాపుగా పనిలో ప్రవేశిస్తారు.

పరిష్కారంలో చేయబడిన ఒప్పందం ప్రకారం సమ్మె కాలానికి ఉద్యోగులకు వేతనం ఇవ్వబడదు.

ఒక కాలాన్ని పట్టాన పమిలి తరవున ప్రింటర్ అండ్ పబ్లిషర్ టి. వెంకటేశ్వరరావు, ఎడిటర్ వేమూరిఅన్నా శ్రీకృష్ణ, ముద్రణ. స్వతంత్ర ఆర్టు ప్రింటర్స్, విజయవాడ-1